క్లుప్తంగా

మజ్జిగ పంపిణీ



మజ్జిగ పంపిణీ చేస్తున్న హ్యూమన్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు

కందుకూరు: తెలంగాణ హ్యూమన్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భక్తులకు మజ్జిగ పంపిణీ చేశారు. అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఆంజనేయులు, కోశాధికారి కె వెంకటేశ్వర్లుగుప్తా, ప్రధానకార్యదర్శి కె జంగారెడ్డి, ఎంపీటీసీ లక్ష్మీదేవేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ సాధ మల్లారెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి, నిమ్మ అంజిరెడ్డి, దేశం సత్తిరెడ్డి, బొక్క సత్యనారాయణరెడ్డి, నరసింహారెడ్డి, వెంకట్‌రెడ్డి, భూమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించాలి

కందుకూరు సీఐ మక్బూల్‌జానీ



దెబ్బడగూడలో కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

కందుకూరు: ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించేవిధంగా తగిన చర్యలు తీసుకుంటామని సీఐ మక్బూల్‌జానీ పేర్కొన్నారు. మండల పరిధిలోని కొత్తగూడ, దాసర్లపల్లి, దెబ్బడగూడ, అన్నోజిగూడ, గూడూరు, కటికపల్లి, లేమూరు గ్రామాల్లో మంగళవారం కందుకూరు పోలీసులు, సాయుధ దళాలతో కలిసి కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మక్బూల్ జానీ మాట్లాడుతూ లోక్‌సభ ఎన్నికల్లో ఓటర్లు నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. ఎవరైనా ఓటర్లకు డబ్బు, మద్యం పంపిణీ చేస్తే వెంటనే పోలీసులకు సమాచారం చేరవేయాలన్నారు. అరాచకశక్తుల పట్ల అప్రమత్తంగా ఉండి శాంతియుతంగా ఎన్నికలు జరిగేలా అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐలు సైదులు, శ్రావణ్ కుమార్, సీఐఎస్‌ఎఫ్ సీఐ రాకేష్‌మీనా, జవాన్లు పాల్గొన్నారు.

రేపు మండల సర్వసభ్య సమావేశం

మహేశ్వరం: మండల కేంద్రంలోని ఎంపీడీఓ సమావేశం మందిరంలో మండల ఇన్‌చార్జి ఎంపీపీ సునితా నాయక్ అధ్యక్షతన గురువారం ఉదయం 11 గంటలకు మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ శైలజ పేర్కొన్నారు. మండలంలోని గ్రామాల్లో నెలకొన్న సమస్యలను సభ్యులు మండల సర్వసభ్య దృష్టికి తీసుకొచ్చి పరిష్కార మార్గాలను ఎంచుకోవాలని కోరారు. ఈ సమావేశానికి ఎంపీటీ సభ్యులు, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు హాజరుకావాలని ఆమె కోరారు.

ఈ నెల 26, 27తేదీల్లో లోక్ అదాలత్

చేవెళ్ల ట్రాఫిక్ సీఐ వెంకటేశం

చేవెళ్ల: ఈ నెల 26, 27వ తేదీలలో చేవెళ్ల కోర్టు ఆవరణలో ట్రాఫిక్ పోలీస్ కేసులపై ప్రత్యేకంగా లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు చేవెళ్ల ట్రాఫిక్ సీఐ వెంకటేశం తెలిపారు. చేవెళ్ల ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని చేవెళ్ల, షాబాద్, శంకర్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో నమోదైన ట్రాఫిక్ కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులను వాహనదారులు పరిష్కరించుకోవచ్చని తెలిపారు. కేసులు ఉన్న వాహనదారులు తప్పనిసరిగా ఈ లోక్ అదాలత్‌లకు హాజరుకావాలని చెప్పారు. ఇతర ప్రాంతాలకు చెందిన వాహనదారులైనా సరే చేవెళ్ల ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఈ మూడు మండలాల పోలీస్‌స్టేషన్‌ల పరిధిలో ట్రాఫిక్ కేసులు నమోదైనట్లు ఉంటే ఇక్కడే వాటిని పరిష్కరించుకోవచ్చన్నారు. పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించుకునేందుకు ఇది మంచి అవకాశమని పేర్కొన్నారు.

వేసవి సెలవులు వృథా చేయొద్దు

షాద్‌నగర్‌రూరల్: విద్యార్థులు వేసవి సెలవులను వృథా చేయకుండా చదువుపై ఆసక్తి పెంపొందించుకోవాలని హెచ్‌ఎం జయమ్మ అన్నారు. మంగళవారం ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని రాయికల్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో చివరి పనిదినాలను దృష్టిలో పెట్టుకొని జయమ్మ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రగతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వేసవి సెలవులలో తల్లితండ్రులు పిల్లలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. టీవీ, సెల్‌ఫోన్, వీడియో గేమ్స్‌వంటి వాటికి విద్యార్థులు దూరంగా ఉండాలన్నారు. సమయాన్ని వృథా చేయకుండా సీనియర్ విద్యార్థుల వద్ద పుస్తకాలను తీసుకొని పైతరగతులకు సంబంధించిన జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. భవిష్యత్‌లో ఉన్నత విద్యావంతులుగా ఎదిగి దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు.

రోడ్డు పనుల్లో నిర్లక్ష్యం!

చేపట్టని డ్రైనేజీ నిర్మాణం

- తేలికపాటి వర్షానికే ఎస్సీ కాలనీలో చేరిన మురుగు
- ఇబ్బందుల్లో జనం
- పట్టించుకోని అధికారులు, కాంట్రాక్టర్



తిమ్మాపూర్‌లో పూర్తిచేయని రోడ్డు విస్తరణ పనులు



ఎస్సీ కాలనీలో చేరిన వర్షపు నీరు

కందుకూరు: మండల పరిధిలోని తిమ్మాపూర్‌లో కాంట్రాక్టర్, అధికారుల నిర్లక్ష్యంతో ఎస్సీ కాలనీలో చేపట్టే అభివృద్ధి పనుల్లో సమస్యలు ఏర్పడుతున్నాయి. గ్రామస్తులు ఏదైతే ముందు నుంచి చెబుతున్నారో అదే జరిగింది. డ్రైనేజీ పనులు చేపట్టిన తరువాతనే రోడ్డు పనులు చేయాలని మొరపెట్టుకున్నా పట్టించుకోలేదు. దీంతో ఇక్కడ సమస్య యథావిధిగా మొదటికొచ్చింది. తేలికపాటి వర్షానికే నీరు బయటికి పోయే మార్గం లేక ఇళ్ల ముందే మురుగు చేరుతుంది. డ్రైనేజీల నుంచి బురద బయటికొచ్చి దుర్వాసన వెలువడుతుంది. ఈ విషయంలో పట్టించుకునే వారు కరువయ్యారు. మొదట డ్రైనేజీ పనులు చేపట్టాకే రోడ్డు నిర్మాణం చేపట్టాలని నిరసన తెలిపినా అధికారులు కానీ, ప్రజాప్రతినిధులు కానీ, సంబంధిత కాంట్రాక్టర్ కానీ పట్టించుకున్న పాపాన పోలేదు. ఎస్సీ కాలనీలో నివసించే ప్రజలకు తిప్పలు తప్పడంలేదు. శరా మామూలైపోయింది.

ఇండ్ల ముందు చేరుతున్న మురుగు

ఏదైనా రహదారి నిర్మాణం చేపట్టినప్పుడు మురుగు, వర్షం నీరు సాఫీగా వెళ్లేలా డ్రైనేజీ నిర్మాణం చేయడంతో పాటు అడ్డుగా ఉన్న విద్యుత్ స్తంభాలు ఇతరత్రా ఏవైనా ఉన్నా వాటిని సరిచేసి పనులు చేపడతారు. కానీ ఇక్కడ చేపట్టిన పనులు అందుకు విరుద్ధంగా చేశారు. ఇదేమని గ్రామస్తులు ప్రశ్నించి, పనులను అడ్డుకుంటే అసలు పట్టించుకునే వారు లేరు. తుక్కుగూడ మున్సిపాలిటీ శ్రీశైలం హైవే రావిర్యాల గేట్ నుంచి కొంగర, తిమ్మాపూర్, మాదాపూర్, గుమ్మడవెల్లి, ఆకులమైలారం గ్రామాల మీదుగా మీర్ఖాన్‌పేట వరకు ఆర్ అండ్‌బీ రహదారిని నిర్మిస్తున్నారు. కాగా రహదారి నిర్మాణం చేపట్టే క్రమంలో తిమ్మాపూర్ గ్రామంలో రోడ్డును విస్తరిస్తున్నారు. రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజీ నిర్మాణం చేపట్టకుండా రహదారి పనులు చేపట్టారు. మధ్యలో విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు తొలగించకుండానే పనులు కానిచ్చేశారు. దీంతో ఇబ్బందులు మళ్లీ మొదటికే వచ్చింది. ఇటీవల కురిసిన చిన్నపాటి వర్షానికి ఎస్సీ కాలనీలో రోడ్లు జలమయం అయ్యాయి. డ్రైనేజీలు పొంగిపొర్లాయి. ఇండ్ల ముందు మురుగు చేరింది. ఈ మురుగు బయటికి వెళ్లే మార్గం లేక కాలనీలోని ఇళ్ల ముంగిటే చేరి ఇబ్బందికరంగా తయారైంది. ఇక్కడ దాదాపుగా 50 ఇళ్ల నుంచి ప్రజలు ఇబ్బందులు పడుతున్నా సమస్యను పరిష్కరించడం లేదు. అయినా అధికారులు మాత్రం ఇవేమి పట్టించుకోకుండా తమకు తోచిన విధంగా పనులు కానిస్తున్నారని గ్రామస్తులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా ఈ విషయంలో ఉన్నతాధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

తేలికపాటి వర్షానికి..



డ్రైనేజీ నిర్మించకుండా రోడ్డు వేయొద్దని అడ్డుకున్నాం. ఈ విషయాన్ని పట్టించుకోకుండా ఓ పక్క రోడ్డు నిర్మించారు.మిగతా సగం ఇంకా ప్రారంభించలేదు. ఇటీవల కురిసిన తేలికపాటి వర్షానికి నీరంతా కాలనీలో చేరింది.రాకపోకలకు ఇబ్బందిగా మారింది.

– యాదగిరి, తిమ్మాపూర్

సమస్య పరిష్కరిస్తాం



తిమ్మాపూర్ గ్రామంలో రహదారి విస్తరణ పనుల్లో భాగంగా ఎస్సీ కాలనీలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నా మాట వాస్తవం. డ్రైనేజీ నిర్మించేలా అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తాం.రోడ్డుపై ఉన్న విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లను సక్రమంగా వేయిస్తాం.

– మంద జ్యోతిపాండు, ఎంపీపీ



రవూఫ్, షాకీర్‌లను కండువా కప్పి ఆహ్వానిస్తున్న కేఎల్‌ఆర్, పీసీసీ అధికార ప్రతినిధి నిజాముద్దీన్‌లు

కాంగ్రెస్‌తోనే దేశాభివృద్ధి సాధ్యం

మహేశ్వరం ఇన్‌చార్జి కేఎల్‌ఆర్, పీసీసీ అధికార ప్రతినిధి నిజాముద్దీన్

పహాడీషరీఫ్: కాంగ్రెస్‌తోనే దేశాభివృద్ధి సాధ్యమని మహేశ్వరం ఇన్‌చార్జి కేఎల్‌ఆర్, పీసీసీ అధికార ప్రతినిధి నిజాముద్దీన్‌లు పేర్కొన్నారు. లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తుండడంతో జల్‌పల్లి మున్సిపాలిటీలోని బీఆర్‌ఎస్ నాయకులు పార్టీని వీడి కాంగ్రెస్ గూటికి చేరారు. ఇప్పటికే పలువురు కౌన్సిలర్లు పార్టీ మారగా, తాజాగా బీఆర్‌ఎస్ జల్‌పల్లి మున్సిపాలిటీ అధికార ప్రతినిధి సయ్యద్ అబ్దుల్ రవూఫ్, ప్రధాన కార్యదర్శి మిర్జా షాకీర్ బేగ్‌లు తమ అనుచరులు ఫైసల్ ఖాన్, మహ్మద్ సాజిద్, మహ్మద్ ముజమిల్, సయ్యద్ అలీ పాషలతో కలిసి మంగళవారం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి మహేశ్వరం నియోజకవర్గం ఇన్‌చార్జి కేఎల్‌ఆర్, పీసీసీ అధికార ప్రతినిధి నిజాముద్దీన్‌లు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ బీజేపీ పాలనలో ముస్లిం, మైనార్టీలకు రక్షణ లేకుండా పోతుందన్నారు. లౌకిక పార్టీ కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిగా చేసేందుకు తమ వంతుగా ఎంపీ అభ్యర్థి విజయం కోసం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జల్‌పల్లి వర్కింగ్ ప్రసిడెంట్ ఎంఎ బారీ, సీనియర్ నాయకుడు చలువాది రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతికి పెద్దపీట

- బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి కక్కునూరి వెంకటేశ్‌గుప్తా

షాద్‌నగర్: నిరుపేదల అభ్యున్నతికి కేంద్ర ప్రభుత్వం పెద్దపీట వేసిందని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి కక్కునూరి వెంకటేశ్‌గుప్తా అన్నారు. మంగళవారం మండల పరిధిలోని గంట్లవెల్లి, చిల్కమర్రి, బూర్గుల, గ్రామాల్లో వివిధ పార్టీలకు చెందిన నాయకులు బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా హాజరైన వెంకటేశ్‌గుప్తా మాట్లాడుతూ.. ప్రధాని మోదీ దేశాభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి ప్రత్యేక పథకాలను రూపొందించి అమలు చేస్తుందని, దేశం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి సాధించాలంటే బీజేపీతోనే సాధ్యమని పేర్కొన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో ప్రజలందరూ బీజేపీకి అండగా నిలిచి మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థి డీకే అరుణను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దొడల వెంకటేశ్, రఘుగౌడ్, ఇస్నాతి శ్రీనివాస్, శ్యాంరావు తదితరులు పాల్గొన్నారు.



మహేశ్వరం: కేక్ కట్ చేయిస్తున్న మహేశ్వరం ఇన్‌చార్జి ఎంపీపీ సునితా నాయక్, తదితరులు

కేఎల్లార్‌కు శుభాకాంక్షల వెల్లువ



పహాడీషరీఫ్: శుభాకాంక్షలు తెలుపుతున్న షేక్ జహంగీరుద్దీన్, తయ్యబ్ దయానీ



కందుకూరు: కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలుపుతున్న బొక్క జంగారెడ్డి

మీర్‌పేట: మహేశ్వరం కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి జన్మదినం సందర్భంగా మంగళవారం మీర్‌పేట కార్పొరేషన్ అధ్యక్షుడు సామిడి గోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేయించి శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో దేవ భాస్కర్‌రెడ్డి, సామిడి చరణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కందుకూరులో..

కందుకూరు: జెడ్పీటీసీ బొక్క జంగారెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాజా ప్రతాప్‌రెడ్డి, వైస్ ఎంపీపీ శమంతప్రభాకర్‌రెడ్డి, జిల్లా జనరల్ సెక్రటరీ బొక్క భూపాల్‌రెడ్డి, డైరెక్టర్ వెంకట్రామ్‌రెడ్డి, సీనియర్ నాయకుడు ఢిల్లీ శ్రీధర్‌ముదిరాజ్, ఎస్ వీరారెడ్డి, మూల హన్మంత్‌రెడ్డి, సయ్యద్ అజీజ్, ఈశ్వర్‌గౌడ్, కె సదానంద్‌గౌడ్, విఘ్నేశ్వర్‌రెడ్డి, జి సత్యనారాయణరెడ్డి, శేఖర్‌రెడ్డి, అనేగౌని పాండుగౌడ్, విష్ణువర్ధన్‌రెడ్డి, రాంభూపాల్ రెడ్డి, వరికుప్పల బాబు, చెంచు గణేశ్, ఇ.బాలమల్లేష్‌యాదవ్, గండు నర్సింహా, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం: కేఎల్లాఆర్

మహేశ్వరం: నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యమని మహేశ్వరం కాంగ్రెస్ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తుక్కుగూడలోని ఆయన నివాసంలో కలిసి కేక్ కట్ చేయించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతీ కార్యకర్తకు అండగా ఉంటానని తెలిపారు. పార్టీ బలోపేతం కోసం తనవంతు కృషి చేస్తానన్నారు. చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. కేఎల్లార్‌ను కలిసిన వారిలో డీసీసీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి, పీసీసీ సభ్యుడు దేవ భాస్కర్‌రెడ్డి, అమరేందర్‌రెడ్డి, కోరుపోలు రఘుమారెడ్డి, ఎనుగు జంగారెడ్డి, కందుకూరు జెడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, మహేశ్వరం ఇన్‌చార్జి ఎంపీపీ సునితా నాయక్, తుక్కుగూడ మున్సిపల్ వైస్ చైర్మన్ భవాని వెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కాకి ఈశ్వర్, కూన యాదయ్య, వత్తుల రఘుపతి, అంధ్యా నాయక్, జానకిరామ్, ప్రశాంత్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, మద్దుల చంద్రశేఖర్‌రెడ్డి, బోద పాండు రంగారెడ్డి, చిన్నారెడ్డి, జైపాల్‌రెడ్డి, శేఖర్, భాస్కర్‌రెడ్డి, రాజు, రంజిత్‌కుమార్, మురళీధర్ రెడ్డి, చాకలి యాదయ్య, మంత్రి బాల్‌రాజ్, నర్సింహ, సుధాకర్, రాజ్‌కుమార్, శ్రీకాంత్ గౌడ్, యాదయ్య పలువురు పాల్గొన్నారు.

పహాడీషరీఫ్: జల్‌పల్లి మున్సిపాలిటీ కో–ఆర్డినేటర్లు షేక్ జహంగీరుద్దీన్, తయ్యబ్ దయానీలు శుభా కాంక్షలు తెలిపారు. చింతకింది నవీన్‌గౌడ్, శ్రీనివాస్, నవాజ్, బాబు, బాలాజీ, సలీం, ఖలీఫా, అస్లాం,చాంద్‌లతో కలిసి ఆయనకు పూలబొకే అందజేశారు.

'ఓట్ల కోసమే మత రాజకీయాలు'

షాబాద్: అభివృద్ధిని విస్మరించి దేశం కోసం.. ధర్మం కోసం అంటూ మత రాజకీయాలు చేస్తున్న వారికి ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని చేవెళ్ల పార్లమెంట్ అసెంబ్లీ ఎన్నికల ఇన్‌చార్జి చింపుల సత్యనారాయణరెడ్డి, కాంగ్రెస్ చేవెళ్ల నియోజకవర్గ ఇన్‌చార్జి పామెన భీంభరత్ పేర్కొన్నారు. మంగళవారం నాగర్‌గూడ పీఎస్‌ఆర్ గార్డెన్‌లో పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. అనంతరం తిర్మలాపూర్, ఏట్ల ఎర్రవల్లి, రేగడిదోస్వాడ, మక్తగూడ గ్రామాల్లో ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డి కుమారుడు ఆర్యన్‌రెడ్డి, మాజీ ఎంపీ జైపాల్‌రెడ్డి మనవడు ప్రణీత్‌రెడ్డిలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీజేపీ, బీఆర్‌ఎస్ ఒక్కటై కుట్రలు, కుతంత్రాలు చేస్తున్నారని విమర్శించారు. రాహుల్ గాంధీని ప్రధానిని చేసేందుకు చేవెళ్ల ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. బీజేపీ, బీఆర్‌ఎస్ కుట్రలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.

25న మండల సమావేశం

నందిగామ: నందిగామ మండల సర్వసభ్య సమావేశం స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల సమావేశ మందిరంలో ఈ నెల 25న నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ సుమతి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి అన్ని శాఖల అధికారులు సమగ్ర సమాచారంతో రావాలని ఆమె సూచించారు. ఉదయం 11 గంటలకు నిర్వహించే ఈ సమావేశానికి ప్రజాప్రతినిధులు హాజరు కావాలని కోరారు.

కొండా విశ్వేశ్వర్‌రెడ్డిని గెలిపించండి

చేవెళ్ల: బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు పాండురంగారెడ్డి, ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంత్‌రెడ్డిలు అన్నారు. మండల కేంద్రంలోని పలు కాలనీల్లో మంగళవారం బీజేపీ నాయకులు ఇంటింటికీ వెళ్లి ఎన్నికల ప్రచారం చేశారు. బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి కేంద్రంలో మోదీ ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. దేశం నేడు శాంతియుతంగా అభివృద్ధి పథంలో ముందుకు నడుస్తూ ప్రపంచ దేశాలు భారత్ గురించి మాట్లాడుకునేలా చేసిన ఘనత మోదీకే దక్కుతుందన్నారు. మరోసారి మోదీ సర్కార్ అంటూ నినాదాలు చేశారు. ప్రజలు ఆలోచన చేసి కేంద్రంలో ఏ ప్రభుత్వం ఉండాలో గుర్తించి ఓటు వేయాలన్నారు. బీఆర్‌ఎస్, కాంగ్రెస్‌లు నిరుపేదల సంక్షేమాన్ని విస్మరించాయని విమర్శించారు. ప్రతి ఒక్కరూ బీజేపీకే ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో మండల నాయకులు ఎ. శ్రీనివాస్, వైభవ్‌రెడ్డి, కె.వెంకట్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, కె.మల్లారెడ్డి, అల్లాడ శ్రీనివాస్‌రెడ్డి, జి.శ్రీనివాస్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, ఐటీసీలు అధ్యక్షులు అభిషేక్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, మధూకర్‌రెడ్డి, ప్రకాశ్, గణేశ్, విష్ణు, మచ్చేందర్‌రెడ్డి, భార్గవ్‌రెడ్డి, భరత్‌రెడ్డి, చాకలి శ్రీనివాస్, శంకర్, బి.సురేందర్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

ఘనంగా హనుమాన్ జయంతి

నియోజకవర్గంలోని ఆయా మండల పరిధిలోని గ్రామాల్లో, వాడవాడల్లో, ముఖ్యంగా రామాలయాల్లో హనుమాన్ జయంతిని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు భక్తులకు అన్నదానం చేశారు. సాయంత్రం హనుమాన్ విగ్రహాలతో ర్యాలీలు చేపట్టారు. ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



హుడాకాంప్లెక్స్: సరూర్‌నగర్‌లో హనుమాన్ పూజలో పాల్గొన్న కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి



బాలాపూర్‌లోని అభయాంజనేయస్వామికి పూజలు చేస్తున్న భక్తులు



కందుకూరు: దెబ్బడగూడలో ర్యాలీ ప్రారంభిస్తున్న నాయకులు



దిల్‌సుఖ్‌నగర్‌లో హనుమాన్ శోభాయాత్రలో పాల్గొన్న భక్తులు



దేవతలగుట్టలో పూజ చేస్తున్న మేయర్ పారిజాత